# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



పెద్దపల్లి : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి



ఓదెల : ప్రచారం చేస్తున్న దాసరి ప్రశాంత్‌రెడ్డి



సుల్తానాబాద్ : ప్రచారం చేస్తున్న నాయకులు

పెద్దపల్లి, అక్టోబర్20: సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సుల్తానాబాద్ మండలం కనుకులకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ ఎల్లస్వామి, వడ్లకొండ శ్రీనివాస్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, కన్వీనర్ మైలారం నారాయణ, సర్పంచ్ పోలు అంజయ్య, మార్కెట్ డైరెక్టర్ గరిగంటి కుమార్ బాబు, ఓదెల దేవస్థానం డైరెక్టర్ కర్రె కుమారస్వామి, నాయకులు తుమ్మ రాజేశం, శ్రీనివాస్, రామునిపల్లి ఉపసర్పంచ్ మందల రాంచంద్రారెడ్డి ,గుర్రం శివకుమార్, సూరువు రాజేశం, మాచర్ల అశోక్, కాంపెల్లి రాజేశం, కొండా చంద్రయ్య గౌడ్ , తిప్పారపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

**బీఆర్ఎస్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే మోసం**

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 20: బీఆర్ఎస్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే మోసం అని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అభివర్ణించారు. పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు గుండెటి నరేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ఎద్దు కుమారస్వామి, నాయకులు శ్రీకాంత్, అజయ్, వంశీ, శ్రీకాంత్, సూర్యం, నందు, ఉదయ్, ఆదర్ష్, శ్రీశైలం, కాంపల్లి శ్రీకాంత్, చిలుముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఓదెల, అక్టోబర్ 20: మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లెలో ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకట రెడ్డి, ఆకుల మహేందర్, యూత్ అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, గట్టు మహేశ్‌గౌడ్, నాయకులు వేల్పుల చంద్రశేఖర్, పిట్టల అరుణ్‌కుమార్, కందుల శ్రీనివాస్, పెండం చేరాలు, శ్రీకాంత్, మురళి, రమేష్, రాజయ్య పాల్గొన్నారు.

**జీలకుంటలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం**

జీలకుంటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ సర్పంచ్ పత్తి మాలతి–సమ్మిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రౌతు జలపతి, నాయకులు చర్లపల్లి సురేష్‌గౌడ్, మారెల్లి రవీందర్, నల్లా రమణారెడ్డి, దొడ్డిపల్లి కుమార్, రమేశ్, రవి, సారయ్య, మొగిలి, రాజేందర్, సమ్మయ్య పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు**

సుల్తానాబాద్/ సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 20 : కాంగ్రెస్ గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి అన్నారు. పట్టణంలోని 10 వార్డు గాంధీనగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్ర మంలో కౌన్సిలర్లు అనుమాల అరుణాబాపురావు, పసెడ్ల మమతసంపత్, పారుపెల్లి జ్ఞానేశ్వరి, కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, రెవెల్లి తిరుపతి, సాజిద్, వేగోళం రవీందర్, వడ్లూరి శ్రీనివాస్, గెల్లు ముత్యాలు, గెల్లు మనోహర్, అమ్ముల భూమయ్య, వాహిద్ ఉనారు. కాట్నపల్లి, గట్టెపల్లిలో ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, బీఆర్ఎస్ కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో సర్పంచులు మోరపల్లి మోహన్‌రెడ్డి, కోలిపాక అరుణజ్యోతి–పెద్దన్న, ఎంపీటీసీలు పొన్నాల అనిత–అంజయ్య, శ్రీలం శంకర్, నాయకులు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, రమణ, ఎల్లగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, గ్రామశాఖల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

**బీఆర్ఎస్‌ను గెలిపించండి.**

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 18: మండలంలోని రాఘవాపూర్, అప్పన్నపేట,బొంపల్లి, తుర్కలమద్దికుంట లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహిం చాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్క లక్ష్మణ్, వైస్‌ఎంపీపీ ముత్యాల రాజయ్య, ముత్యాల రాము, సర్పంచ్‌లు చీకటి స్వరూప పోచాలు, తంగెళ్ల జయప్రద సంజీవరెడ్డి, ఉపసర్పంచ్‌లు బొండ్ల శ్రీనివాస్, ఊరడిలక్ష్మయ్య,మాజీ సర్పంచ్ కడారి కొమురేష్, అంతగిరి కొమురయ్య, మెల్మారి విజయారావు, ఒడ్నాల శంకర్, ఎనుగుల మల్లయ్య, కల్లెపల్లి సతీష్, చీకటి స్వరూప పోచాలు, రాపెల్లి శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, గాండ్ల సదయ్య, గుంటి రమేష్, కల్లెపల్లి రవి, కుమ్మరి భిక్షపతిలతో పాటుపలువురు పాల్గొన్నారు.

# ఎంబీఏ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల హవా

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 20 : ఎంబీఏ ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గురువారం విడుదల చేసిన రెండో సెమిస్టర్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారు. బీ ఆశ (8.56), ముస్కాన్ (8.41), డీ శరణ్య (8.30), జీ శిరీష (8.30), జీ భవాని (8.30) జీపీఏ సాధించారు. నాలుగో సెమిస్టర్‌లో నీలా, సాన, అఖిల, నవీన అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ఆవరణలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్ పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధ్యాపకుల నాణ్యమైన బోధన, విద్యార్థుల కృషి, పట్టుదలతో ఏటా రాష్ట స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు రాబోయే రోజుల్లో మరిన్ని ర్యాంకులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సురేశ్, రాజిరెడ్డి, డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ కౌసల్య, రాంమోహన్, రమేశ్, శ్రీలత పాల్గొన్నారు.




విద్యార్థులను అభినందిస్తున్న అకాడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశ

## దొంగతుర్తి సర్పంచ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

ధర్మారం,అక్టోబర్20: దొంగతుర్తి సర్పంచ్ పాలకుర్తి సత్తయ్యపై సస్పెన్షన్‌ను ఎత్తివేశారు. హైకోర్టు ఆదేశాలతో సత్తయ్య తిరిగి సర్పంచ్‌గా బాధ్యతుల చేపట్టారు. గ్రామంలో జీపీ ఎస్‌ఎఫ్‌సీ నిధులను దుర్వినియోగం చేశారని సత్తయ్యపై వచ్చిన ఫిర్యాదుపై డీఎల్పీవో విచారణ చేయగా కలెక్టర్ 28–11–2022న సస్పెండ్ చేశారు. ఉప సర్పంచ్ ముత్యాల చంద్ర శేఖర్ ఇన్‌చార్జి సర్పంచ్‌గా వ్యవహరించారు. సత్తయ్య హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే ఇచ్చింది. సత్తయ్య సర్పంచ్ పదవిని పునరుద్ధరిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీవో రమేశ్ అధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## ఓటు వజ్రాయుధం

కోల్‌సిటీ, అక్టోబర్ 20: బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణానికి ఓటే వజ్రాయుధమని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ అన్నారు. స్వీప్ లో భాగంగా శుక్రవారం రామగుండం బల్దియా ఆఫీసు నుంచి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. చౌరస్తాలో మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఓటును అమ్ముకుంటే జీవితంలో మనిషిగా ఓడిపోయినట్టేనని అన్నారు. బల్దియా కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్, స్వీప్ నోడల్ అధికారి రవూఫ్ ఖాన్, డీఆర్‌డీఓ శ్రీధర్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, ఎస్‌ఈ చిన్నారావు, సూపరింటెండెంట్ మనోహర్, మెప్మా పీడీ అర్బన్ రజనీ, ఐసీడీఎస్ సీడీపీవో స్వరూప పాల్గొన్నారు.




ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, అంగన్‌వాడీలు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది

## కొప్పుల ఎమ్మెల్యేగా గెలుపొందాలని ..



విజయవాడ దుర్గమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,అక్టోబర్20: ధర్మపురి అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యేగా ఏడోసారి భారీ మెజార్టీతో గెలుపొందాలని బీఆర్ఎస్ విద్యార్థి, యూత్ నాయకులు విజయవాడలోని కనకదుర్గమ్మను వేడుకున్నారు. పల్లె అభిలాష్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మూల మారుతి గౌడ్, గొల్లపల్లి రాకేశ్, మార్క శ్రీకాంత్, మూల దిలీప్ తదితరులు శుక్రవారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. మంత్రి ఈశ్వర్ పేరిట పూజలు చేయించారు. ఈశ్వర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మళ్లీ గుడికి వస్తామని వారు పేర్కొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ దవాఖా ఉద్యోగులు

## ప్రభుత్వ దవాఖానాలో బతుకమ్మ వేడుకలు

సుల్తానాబాద్, అక్టోబర్ 20 : పట్టణంలోని ప్రభుత్వ దవాఖానాలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు, సిబ్బందితో పాటు పలువురు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 20: మండలంలోని రాగినేడులో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. పెద్దపల్లి న్యాయసేవాసంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎం అర్జున్ చట్టాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మల్క రేవతి కుమారస్వామి, న్యాయవాదులు నుచ్చ శ్రీనివాస్ యాదవ్, పంగ శంకర్, ఠాకూర్ హన్మాన్‌సింగ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.